మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

మహిళలు రాజకీయాల్లో ముందుండాలి...

కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్ భరత్‌శెట్టి

కల్వకుర్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాలతో పాటు రాజకీయాల్లో కూడా ముందుండాలని కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్ భరత్‌శెట్టి పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి బారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్ భరత్‌శెట్టి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారిలు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్‌శెట్టి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, రాజకీయాల్లోను రాణించాలని, దేశం కోసం, ధర్మం కోసం భారతీయ జనతా పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. మహిళలు చట్టసభల్లో నిలబడి తమ హక్కుల కోసం పోరాడాలని, భారతీయ జనతా పార్టీ మహిళలకు సముచిత స్థానం ఇస్తుందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రపతిని మహిళాగా నిలబెట్టిందన్నారు. అనంతరం ఆచారి మాట్లాడుతూ వచ్చే ఎన ఇనకలోల మహిళా శక్తి ఏకమై భారతీయ జనతా పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్ట ణ అధ్యక్షులు బోడ నర్సింహ్మ, మున్సిపల్ కౌన్సిలర్ నీరుకంటి మంజుల రాఘవేం దర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ పార్వతి, మహిళా నాయకురాలు జయమ్మ, యెన్నం సువర్ణ, బొడ పావని, నర్మద, గీత తదితరులు ఉన్నారు.

కళాభారతి పనులను వేగవంతం చేయాలి..

మహబూబ్‌నగర్ కలెక్టర్ జి.రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆవరణలో చేపట్టిన కళాభారతి పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఆదేశించారు. గురువారం ఆయన కళాభారతి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్‌అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వామి, డిప్యూటి ఇంజనీర్ సంధ్యలు కళాభారతి పనుల పురోగతిని దగ్గరుండి జిల్లా కలెక్టర్‌కు చూపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కళాభారతి పనులు నత్తనడకన నడుస్తున్నాయని, అందువల్ల ఎక్కువ మంది కూలీలను ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైతే ఎక్కువ యంత్రాలను ఏర్పాటు చేసి పనుల వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కళాభారతిపై భాగంలో నిర్మిస్తున్న షెడ్ పనులు వారం రోజుల్లో పూర్తి చేస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కలెక్టర్‌కు వివరించారు. మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, ఆర్‌అండ్‌బి ఏఈ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

దివ్యాంగుల పెన్షన్ ప్రొసీడింగ్

పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే చిట్టెం..

మక్తల్, ఆగస్టు 24 ప్రభాతవార్త : క్యాంపు కార్యాలయంలో గురువారం దివ్యాంగుల పెన్షన్ లబ్దిదారులకు 200 మందికి దివ్యాంగుల ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్ కాపీలు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మక్తల్ మున్సిపాల్టీ కలిపి 3848 మంది దివ్యాంగులకు పెంచిన వెయ్యి రూపాయల ప్రొసీడింగ్ పత్రాలు రావడం జరిగింది. ఇటీవల తెరాస ప్రభుత్వం దివ్యాంగులకు ప్రస్తుతం ఇస్తున్న మూడు వేల 16పెన్షన్ రూపాయలను పెంచుతూ జులై నెల నుండి పెంచిన వెయ్యి కలిపి నాలుగు వేల పదహారు ఇచ్చేలా ప్రభుత్వం ప్రొసీడింగ్‌లను ఆయా మండలాలకు అందజేయగా గురువారం వాటిని స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మక్తల్, మాగనూరు, కృష్ణ, ఉట్కూర్, నర్వ మండలాలకు చెందిన మొత్తం 3848 మంది దివ్యాగుల పెన్షన్ లబ్దిదారులకు గాను ప్రస్తుతం 200ల మందికి దివ్యాంగుల ఆసరా పెన్షన్ పెంపుదల ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఐదు మండలాల ఎంపిడిఓలు, ఎంపిపిలు, జడ్పీటిసిలు, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

మదింపు తప్పనిసరి చేయాలి:డీఈవో

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవార్త : ప్రస్తుతం 3వ తరగతి చదువుతున్న విద్యార్థులను మదింపు చేయాలని , దీని ద్వారా వారి అభ్యసన నైపుణ్యాలను అంచనా వేయాలని డీఈవో రవీందర్ సూచించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొన్ని ఎంపికచేసిన పాఠశాలల్లో ఈ నెల 28,29,30 తేదీల్లో ప్రస్తుతం 3వ తరగతి చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించడం జరగుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని డీఈడీ, బీఈడీ కళాశాలల్లో చాత్రోపాధ్యాయులకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి డీఈవో హాజరై పలు సూచనలు , సలహాలు అందజేశారు. విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, గణితం విషయాల్లో మదింపు చేయాలని, దీని ద్వారా అభ్యసనా నైపుణ్యాలను అంచనా వేయొచ్చన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేరాజుల్లాఖాన్, సీనియర్ ఉపన్యాసకులు లియాకత్ అలీ, సూపరింటెండెంట్ రామకృష్ణ, రాష్ట్ర పరిశీలకులు ఈశ్వర్, అయేషా, మాస్టర్ ట్రైనర్లు జనార్దన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికలు,రాజకీయాలపైననే సీఎం కేసీఆర్ దృష్టి

- మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలు, రాజకీయాలపైననే దృష్టి సారించి ప్రజా సమస్యలు ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిస్ట్రిబ్యూటరీ కాల్వల ద్వారా నీటిని విడుదల చేయకపోవడం వల్ల రైతుల పంట ఎదగకపోవడం జరుగుతుందని తెలిపారు. రైతుల కష్టాలకు ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయకపోవడం వల్ల యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభు త్వం కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని, రాష్ట్రంలో 5300ల పాఠశాలలను మూసి వేశారని మండిపడ్డారు. శ్రీశైలం రిజర్వాయర్ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి హక్కును కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ కాదు.. రైతులకు రుణాల నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలందరి భాగస్వామ్యంతో పన్నుల రూపంలో వచ్చిన ఆదాయంతోనే సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందని కానీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రభుత్వం అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డినిగ్రామాల్లో ప్రజలు తిరగనివ్వకుండా తరిమికొడుతారన్నారు. ప్రాజెక్టులకు అడ్డు పడలేదన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అర్భాటాలు చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, నారాయణగౌడ్, పాండు, సుధాకర్, రాజు, అహ్మెద్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం

డిఆర్‌పిల ఆకస్మిక పాఠశాల సందర్శన..

నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త : జిల్లాలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న వెలుగు అభ్యాస మిత్ర కార్యక్రమం జరుగుతున్న తీరును ఉట్కూర్ మండల కేంద్ర పరిధిలోని బిజ్వార్ గ్రామ పాఠశాలను డిఆర్‌పిలు శ్రీకాంత్, రాఘవేంద్రలు సందర్శించారు. డిఆర్‌పిలు రాఘవేంద్ర, శ్రీకాంత్ ప్రతి తరగతిలోని విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యే క శ్రద్ధ వహించాలని సూచించారు. హెచ్‌ఎం బన్నేష్, ఉపాధ్యాయులు సత్యపాల్, కిరణ్, శేఖర్, నరేష్ పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన డిఆర్‌పిలు

ప్రతి గ్రామంలో మహిళా భవనాలు..!

మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హాజరైన డిఆర్‌డిఎ, సెర్ప్ ఉద్యోగులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24 ప్రభాతవార్త : మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మహిళా సంఘాల కోసం మహిళా భవనాలను నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. నిర్మాణం త్వరగా పూర్తి చేసిన మహిళా సంఘ భవనానికి ఉచితంగా ఎసి సౌకర్యం కల్పిస్తామని అన్నారు. జిల్లా కేంద్రంలోని మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్‌డిఎ, సెర్ప్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఒకప్పుడు స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక సుదూర ప్రాంతాలకు వలస వెళ్లే దుస్థితి ఉండేదని, ఇప్పుడు స్థానికంగానే ఐటి కొలువులను తీసుకువచ్చామని తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభించుకున్నామని తద్వారా వారికి స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కాంగ్రెస్ నాయకులు రూ. 5 వేల పింఛన్లు ఇస్తామని ప్రచారం చేసుకుంటున్నారని కానీ తాము మాత్రం ఎవరు అడగకపోయిన దివ్యాంగులకు రూ. 4016 పింఛన్ ఇచ్చామన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో మన స్థాయిలో పింఛన్లు ఎందుకు ఇవ్వడం లేదని, అక్కడ ఇవ్వలేని వారు ఇక్కడ ఎలా ఇవ్వగలరని ప్రశ్నించారు. సమైక్య రాష్ట్రంలో అన్నదాతలను ఆగం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు 25 గంటల కరెంటు ఇస్తామంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతోందని మంత్రి విమర్శించారు. వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలు అన్నవారిని తరిమికొట్టేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. సెప్టెంబర్ 2న, మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థుల కోసం 10 వేల మందికి, రూ. 15 వేల నుండి రూ. లక్ష వరకు జీతం వచ్చే విధంగా ఉద్యోగాల కల్పన ఉంటుందన్నారు. అనంతరం మహిళా సంఘాలకు మంత్రి రూ. 235 కోట్ల రుణాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ఎంపిపిలు బాలరాజు, సుధాశ్రీ, జడ్పీటిసిలు విజయనిర్మల రమణారెడ్డి, వెంకటేశ్వరమ్మ, రవిందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి అనిత పాండురంగారెడ్డి, డిఆర్‌డిఎ, సెర్ప్ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్థానికంగానే ఐటి కొలువులు
3 గంటల కరెంటు ఇస్తామన్న వారిని
తరిమికొట్టేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు
డిఆర్‌డిఎ,సెర్ప్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో
మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణలో దివ్యాంగులకు స్వర్ణయుగం..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు స్వర్ణయుగమని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. దివ్యాంగులను ఆదుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రూ.4016లు అందించడానికి సిద్ధం చేయడంతో దివ్యాంగుల అభివృద్ధికి పెద్దపీట వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దివ్యాంగులు రుణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో దివ్యాంగుల పెన్షన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివ్యాంగులకు రూ.4016ల చొప్పున పెన్షన్ ప్రొసిడింగ్ కాపీని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మరాసిన నుదిటరాతనే తిరగరాసిన అభినవ బ్రహ్మ కేసీఆర్ అని కొనియాడారు. అంగవైకల్యం ఒక లోపం మాత్రమే అని, ముందుకు పోకుండా అడ్డుకునే శాపం కాదన్నారు. లక్ష్యాన్ని సాధించడంలో వైకల్యం అడ్డురాదని, ప్రపంచంలో ఎంతో మంది నిరూపించారన్నారు. దివ్యాంగుల అవసరాలను తెలుసుకొని వారికి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో దివ్యాంగులకు రూ.500ల పెన్షన్ అందిస్తే ఎక్కడ కూడా సరిపోయేవి కాదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా రూ.1500లు పెంచి వారికి తోడుగా నిలిచారని, సీఎం కేసీఆర్ రెండవ సారిగా ఎన్నికైన తర్వాత రూ.3016లకు పెంచి వారి జీవనానికి భరోసా కల్పించారని ఆయన పేర్కొన్నారు. అదనంగా మరో రూ.1000లు పెంచుతూ జీవో జారీ చేయడం గొప్ప విషయమన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు లబ్ది చేకూరుతుందన్నారు. దివ్యాంగుల సంక్షేమ భవనాన్ని నిర్మిస్తానని, భవన నిర్మాణానికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని దివ్యాంగులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భైకాని శ్రీనివాస్‌యాదవ్, పలువురు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఎంజెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ అందజేత...

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్స్‌లో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ బహుకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భైకాని శ్రీనివాస్‌యాదవ్‌లతో కలిసి 1000 మంది యువతీ, యువకులకు ఉచిత లైసెన్స్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, లైసెన్స్ లేదని, పోలీసులు జరిమానా విధించవద్దనే ముందు చూపుతో నాగర్‌కర్నూల్ జిల్లా చరిత్రలో మొదటి సారిగా ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ప్రక్రియకు శ్రీకారం చుట్టామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్క యువతకు, ప్రజలకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ సమోదుకు అవకాశం కల్పించి, ఉచితంగా లైసెన్స్ ఇవ్వడానికి అయ్యే ఆన్‌లైన్ రుసుము మొత్తం ఎంజెఆర్ చారిటబుల్ ట్రస్ట్ భరించిందన్నారు. మిగతా ప్రాసెస్ మొత్తం రవాణా శాఖ నియమనిబంధనలకు లోబడి ఎంపిక చేసిన 1000 మంది యువతీ, యువకులకు డ్రైవింగ్ లైసెన్స్‌ను అందించినట్లు పేర్కొన్నారు. ట్రస్ట్ ద్వారా కల్పించిన సువర్ణ అవకాశాన్ని నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని యువతీ, యువకులు, వాహన చోదకులు సద్వినియోగం చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. లైసెన్స్ తీసుకున్న యువతీ, యువకులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి పుష్పగ్చం అందించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

- అంగవైకల్యం ఒక లోపం మాత్రమే...
- బ్రహ్మరాసిన నుదిటిరాతనే తిరగరాసిన అభినవ బ్రహ్మ కేసీఆర్...
- దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట...
- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

ఆయిల్ పామ్ తోటలు పండించే రైతులకు మంచి క్వాలిటీ మొక్కలు ఇవ్వాలి..

గద్వాల ప్రతినిధి, ఆగస్టు24 ప్రభాతవార్త : జిల్లాలో ఆయిల్ పాం తోటలు పండించే రైతులకు ఇచ్చే మొక్కలు మంచి క్వాలిటీ మొక్కలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. గురువారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాలులో ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ శాస్త్రవేత్తలు, అధికారులు ఆయిల్ పాంతోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించాలని, నర్సరీ నుండి అందించే మొక్కలు క్వాలిటీ ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. కల్తీ మొక్కలను నర్సరీ స్థాయిలోనే గుర్తించాలని అన్నారు. మొదటి మూడు సంవత్సరాలు చాలా ముఖ్యమని, సబ్సిడిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఉద్యానవనశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ పాం తోటల పెంపకంపై కమిటిని ఏర్పాటు చేశామని, కమిటిలో రైతులు ఉన్నారని, వారు గత మూడు సంవ్సరాల నుండి సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మూడు నెలలకొకసారి ఆయిల్ పాం తోటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సమావేశంలో ఉద్యానవనశాఖ అధికారి అక్బర్, వ్యవసాయ అధికారి గోవింద్‌నాయక్, ఎల్‌డిఎం అయ్యపురెడ్డి, టిఎస్ ఆయిల్ ఫెడ్ తిర్మల్‌రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసచారి, సైంటిస్టు రాజశేఖర్, బాలకృష్ణ, రాధాకృష్ణరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్రగతి పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఎన్నికల ముందే దుష్ప్రచారం..

- మంత్రి శ్రీనివాస్ గౌడ్ వ్యతిరేకుల స్పాన్సర్‌షిప్‌తోనే కేసుల కుట్రలు
- 2018 కేసును ఇప్పుడు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు..
- బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు విక్రమ్‌దేవ్, అడ్వకేట్ శర్మ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవార్త : ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రజల హృదయాలను చూరగొని అత్యధిక మెజార్టీతో ఎన్నికల్లో విజయం సాధించిన మంత్రి డాక్టర్ వీ శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రజల్లో ఉన్న ఆదరణ జీర్ణించుకోలేక తప్పుడు కేసులతో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు విక్రమ్‌దేవ్, అడ్వకేట్ వెంకట్రాం శర్మ తెలిపారు. గత నాలుగేండ్లుగా సైలెంట్‌గా ఉండి ఇప్పుడు తప్పుడు అఫిడవిట్ అంటూ కుట్రతో దుష్ప్రచారం చేస్తున్నారని, 2018కు సంబంధించిన కేసును కావాలనే ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ లీగల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి చేసి ప్రజల మనుసును గెలవలేని కొందరు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వ్యతిరేకుల స్పాన్సర్‌షిప్‌తోనే అఫిడవిట్ కుట్ర సాగుతుందన్నారు. అఫిడవిట్ అంశంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, సాక్ష్యాత్తు కేంద్ర ఎన్నికల సంఘమే క్లీన్‌చీట్ ఇచ్చినా కుట్ర దారులు ఆ అంశాన్ని దాచిపెట్టి మళ్లీ కోర్టుల మెట్లు ఎక్కుతున్నారని తెలిపారు. ఇన్నాళ్లు ఎఫ్ఐఆర్ పేరిట సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని, తీరా పోలీసులకు సరైన ఆధారాలు ఇవ్వడంలో విఫలం చెందారని అన్నారు. అందుకే పోలీసులు కోర్టుకు ఫైనల్ రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. అఫిడవిట్ ట్యాంపరింగ్ అంటూ సోషల్ మీడి యాలో పోస్టులు చేస్తున్నవారిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. కార్యక్రమంలో అడ్వకేట్లు భాస్కర్, నర్సింహులు, ఈశ్వర్, ప్రభుత, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు విక్రమ్‌దేవ్, అడ్వకేట్ శర్మ

చేనేత కార్మికుల సొసైటీల నిర్వహణపై సమీక్ష సమావేశం..

నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త: ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన నారాయణపేట పట్టు చీరలు మరింత ప్రసిద్ధి చెందిన చేనేతకార్మికులు కృషిచేయాలని రాష్ట్ర హ్యాండ్లూమ్ డైరెక్టర్ అలుగు వర్షిని అన్నారు. గురువారం రివ్యూ ఆన్ డిపార్టుమెంటల్ స్కీమ్స్, మార్కెటింగ్ అండ్ ప్రొడక్షన్, సొసైటీ ప్రొకర్మెంట్, నారాయణపేట పట్టణ చేనేత కార్మికుల స్థితిగతులు సొసైటీల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాకలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా అలుగు వర్షిని మాట్లాడుతూ నారాయణపేట పట్టుచీరలు ఎంతో ప్రసిద్ధి చెందాయన్నారు. జిల్లాలో ఏడు చేనేత సొసైటీలలో మూడు పని చేయడం లేదని అధికారులు ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ వారు డ్రస్సు, దుప్పట, మెటీరియల్‌ను ఆమెకు వివరించారు. కాంచీపురంలో పట్టుచీరల శిక్షణకావాలని అడగగా సొసైటీ వారందరు సమ్మతిస్తే శిక్షణకు పంపుతామని డైరెక్టర్ తెలిపారు. ప్రస్తుతం సొసైటీ వారికి కంప్యూటర్‌రైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు. సొసైటీలలో ఎన్నికలద్వారా ప్రతి ఒక్కచేనేత కార్మికుడు సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. బ్యాంకులింకేజీ ద్వారా చేనేత కార్మికులు పనులు చేసుకో వచ్చన్నారు. మాస్టర్ వీవర్స్ కొత్తడిజైన్‌తో వస్తే రాష్ట్రవ్యాప్తంగా సరైన రేటు నిర్ణయిస్తామని తెలిపారు. మూడు సంవత్సరాల నుండి సొసైటీలు సరిగా నడవడం లేదని తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. సొసైటీ సభ్యులు పలు సమస్యలు ఆమె దృష్టికి కార్మికులు తీసుకువచ్చారు. ఈసందర్భంగా నారాయణపేట ట్రెడిషనల్ చీరలను పరిశీలించారు. అనంతరం చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న మగ్గాలను, హ్యాండ్ వర్క్ పనిని సొసైటీ వారు ఆమెకు వివరించారు. అలాగే హ్యాండ్లూమ్ సెంటర్ నిర్మాణపనులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ ఏడి దాసరిబాబు, హ్యాండ్లూమ్ డిఓ చంద్రశేఖర్, మాస్టర్ వీవర్లు శ్రీనివాస్, కాసరగు, గణప, రఘురాములు, ప్రభాకర్, నరసింహులు, చేనేత సహకార సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, కళ్యాణి, నారాయణ, సురెందర్ సభ్యులు పాల్గొన్నారు.

పట్టుచీరల గురించి రాష్ట్ర హ్యాండ్లూమ్ డైరెక్టర్ అలుగు వర్షినికి వివరిస్తున్న దృశ్యం

హైకోర్టు తీర్పు సంతోషాన్నిచ్చింది : బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

ఎన్నికల అఫిడవిట్‌లో వాస్తవాలే చెప్పాలి: గద్వాల అభివృద్ధిని కోరే ప్రతి ఒక్కరూ హర్షిస్తున్నారు

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త : గద్వాల ఎమ్మెల్యేపై హైకోర్టు ఇచ్చిన తీర్పు సంతోషం కలిగించింది. గద్వాల అభివృద్ధిని కోరే ప్

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం..

ఎమ్మెల్యేను సన్మానించిన 7వ వార్డు సభ్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవార్త : జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థిగా వరుసగా మూడో సారి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి అవకాశం ఇవ్వడాన్ని హర్షిస్తూ మున్సిపాలిటీలోని 7వ వార్డు(బూరెడ్డిపల్లి) సభ్యులు గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిశారు. మాజీ సర్పంచ్ గుండు వెంకటేశ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేగారిని సన్మానించారు. అలాగే గ్రామ సమస్యలపై వివరించా రు. ఈనెల 27న గ్రామంలో జరిగే పోచమ్మ గుడి పునర్‌ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వార్డు అధ్యక్షుడు కరుణాకర్, నర్సింహులు, మాజీ వార్డు సభ్యుడు చెన్నకేశవులు, రాజేశ్, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,సత్యనారాయణగౌడ్, రాఘవేందర్, రాకేశ్, శ్రీను తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి..

- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు - బాలుర జూనియర్ కళాశాలలో అవగాహన

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవార్త : నేడు చాలా మంది ట్రాఫిక్ నియమ నిబంధనలు అనుసరించకుండానే వాహనాలు నడుపుతున్నారని అది చట్టరీత్యా నేరమని తగిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు హెచ్చరించారు. ఎస్సీ నరసింహ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో 300మంది విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. నేటి యువత న మొబైల్ ఫోన్లు ఉపయోగించుకొని చెడు వ్యవసనాలకు లోనవుతున్నారని అది సరైన పద్ధతి కాదని ఇటర్నెట్‌లోని మంచి మాత్రమే గ్రహించాలన్నారు. బైక్‌లు కూడా ఇష్టారీతిగా నడుపుతున్నారని, కానీ అలా నిబంధనలు అతిక్రమించి నడపడం వల్ల ఇతర వాహనదారులై సైతం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. హెల్మట్ లేకుండా ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడుపడం చట్టరీత్యా నేరమని శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జైలుకు పంపించడం జరగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి, లెక్చరర్లు, ట్రాఫిక్ ఎస్సై శంషొద్దీన్, ఆర్ఎస్సై రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన అమృతోత్సవాలు...

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని స్ఫూర్తి పొందేందుకు జిల్లాలో ఆగస్టు 14 నుంచి 24వరకు ప్రదర్శించిన గాంధీ సినిమా నాగర్‌కర్నూల్ జిల్లాలో విజయవంతమైందని జిల్లా విజయవంతమైందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ గురువారం తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో అమృతోత్సవాల్లో భాగంగా నేటి తరం విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం, స్వాతంత్ర్య పోరాటం జరిగిన తీరును కళ్లకు కట్టినట్లు చూపించిన గాంధీ సినిమాను ప్రభుత్వ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్‌తో పాటు 7 సినిమా థియేటర్లలో రోజు ఉదయం ఒక షో పిల్లలకు ఉచితంగా ప్రదర్శించారు. ఈ 10 రోజుల్లో నాగర్‌కర్నూల్ జిల్లాలోని 7 థియేటర్లలో 55 షోలు ప్రదర్శించగా మొత్తం 23032మంది పాఠశాల విద్యార్థులు గాంధీ సినిమాను తిలకించినట్లు తెలియజేశారు. చివరి రోజు అయిన ఆగస్టు 24న 4 థియేటర్లలో 1389 మంది విద్యార్థులు సినిమా చూసి ఆనందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను సినిమాను సురక్షితంగా తీసుకెళ్లి చూపించినందుకు అభినందనలు తెలిపారు.

దివ్యాంగులకు అత్యధికంగా ఫించన్ ఇచ్చే రాష్ట్రం తెలంగాణ..

-యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్ -నాగారంలో దివ్యాంగులకు ఫించన్ల పంపిణీ

దేవరకద్ర,ఆగస్టు 24 ప్రభాతవార్త: దివ్యాంగులకు అత్యధికంగా ఫించన్ ఇచ్చే రాష్ట్రం తెలంగాణ అని యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్ అన్నారు.దేవరకద్ర మండలం నాగారంలో గురువారం దివ్యాంగులకు రూ.4016 ఫించన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్ ప్రసంగించారు.దివ్యాంగులకు దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడ రూ.4016 ఫించన్ ఇవ్వడం లేదన్నారు.అత్యధికంగా ఫించన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.ప్రధాని సొంత రాష్ట్రంలో కూడ కేవలం రూ.950 ఫించన్ ఇస్తున్నారన్నారు.కాంగ్రేస్ పాలిత రాష్ట్రాలలో కూడ తక్కువగా ఉందన్నారు.దివ్యాంగులకు బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉన్నారని యంపీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం గ్రామస్థులతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక..

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ

కెటిదొడ్డి,ఆగస్టు 24 ప్రభాతవార్త : నియోజకవర్గ పరిధిలోని కెటిదొడ్డి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీ కార్యకర్తలు, నాయకులు బిఆర్ఎస్ పార్టీ సింగిల్ విండో డైరెక్టర్ కె. సురేష్, శేషాద్రి, డబ్బా రాముడు ఆధ్వర్యంలో తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, శెట్టి ఆత్మకూర్ లక్ష్మణ్,ఆలూరు కృష్ణ, రాము, గోవింద్, వీరన్న, పాండునాయుడు, కొండయ్య, వీరన్న, కర్రెప్ప, గోవింద్, నరసింహులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

శాస్త్రవేత్తల ఘనత చంద్రయాన్ 3 విజయవంతం..

అప్పంపల్లిలో జయహో భారత్ ర్యాలీ

చిన్నచింతకుంట,ఆగస్టు 24 ప్రభాతవార్త : చందమామపై విజయవంతంగా దిగిన చంద్రయాన్ 3 ప్రయోగం ఇస్రో శాస్త్రవేత్తల ఘనతని యావత్ భార తీయులు కొనియాడారు.చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో గురు వారం అప్పంపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జయహో భారత్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మువ్వన్నెల జాతీయ పతాకాలను చేతబూని భారత శాస్త్రవేత్తల కృషిని కొనియాడుతూ ర్యాలీ నిర్వహించా రు. భారీ జాతీయ పతాకాన్ని చేత పట్టుకొని జయహో భారత్ అంటూ నినదిస్తూ విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చంద్రయాన్ విజయవంతం చేసిన భారత శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశం సగౌర వంగా నిలబడ్డదని ఇకముందు జరగబోయే ప్రయోగాలు కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించా రు. చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావడం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని ఉపాధ్యాయులు అన్నారు. ప్రపంచ దేశాలకు శాస్త్ర సాంకేతికపరంగా భారతదేశం సత్తా చాటిందని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల, పద్మజ, శ్రీనివాసులు, చక్రవర్తిగౌడ్, ఎల్లయ్య, అనురాధ, సాదియా ఫర్హత్, కవిత పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే..!

ప్రధాన రహదారి మురికిగా మారడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

కల్వకుర్తి, ఆగస్టు 24 ప్రభాతవార్త:కల్వకుర్తి మున్సిపల్ నుంచి 50 గ్రామాలకు పైగా వెళ్లే ప్రధాన రహదారిగా ఉన్న ఎల్లికల్ రోడ్డు సంవత్సరాల తరబడి కల్వకుర్తి పట్టణంలోని మురుగునీరు రోడ్డుపై నిలువ ఉండటంతో ప్రక్కనే ఉన్న పంట పొలాలు నాశనమైపోతున్నాయని, అక్కడి నుంచి చదువుల కొరకు పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఎంతో ఇబ్బంది పడుతున్న పాలకులు పట్టించుకోకపోవడంతో గతంలో ఎన్నోసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయిన పట్టించుకపోవడంతో గురువారం ఆర్ఆండ్ బీ రోడ్డుపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రాస్తారోకో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులకు ఓట్లు, సీట్లు తప్ప మరోకటి లేదని, ఎమ్మెల్యే, చైర్మన్, ఎంపీలు, మంత్రులు కల్వకుర్తి పట్టణ అభివృద్ధి పట్టించుకోకపోవడం వల్లే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉందని, 15 రోజుల్లో ఎల్లికల్ రోడ్డుపై కల్వర్ట్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని యెడల మున్సిపల్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రాస్తారోకో చేపడుతున్న కాంగ్రెస్ నాయకులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ పాండుగౌడ్, లింగం, శంకర్‌నాయక్, నానియాదవ్, మహమూద్, వంశీ, జంగయ్య, రమేష్‌యాదవ్, గణేష్‌యాదవ్, శేఖర్, కరణ్, భరత్‌రెడ్డి, ఆరీఫ్, బద్రీనాయక్, చంద్రశేఖర్, పరుశరాములు, యాదయ్య, బాలు, అశోక్‌రెడ్డి, శామీర్, జంగయ్య, కృష్ణ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దివ్యాంగుల ఉపకరణాలకు ధరఖాస్తు చేసుకున్న

దివ్యాంగుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి...

-జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి వెంకటలక్ష్మి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త:ప్రభుత్వం 2022-23 సంవత్సరానికి నాగర్‌కర్నూల్ జిల్లాలో దివ్యాంగులు సహాయక ఉపకరణాల కోసం ధరఖాస్తు చేసుకున్న దివ్యాంగుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తైందని జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారిణి వెంకటలక్ష్మి తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాకు మంజూరైన 10 టూ వీలర్లకు 75 శాతం అంగవైకల్యం, డిగ్రీ, పీజీ విద్యార్థులు, లెర్నర్ లైసెన్స్ కలిగి ఉన్నవారు 45ధరఖాస్తులు చేసుకున్నారని,8బ్యాటరీ వీల్‌చైర్‌కు 40శాతానికి పగా అంగవైకల్యం ఉన్న 12 ఏళ్లలోపు 11 వికలాంగులు ధరఖాస్తులు చేసుకోగా 5ల్యాప్‌టాప్‌ల కోసం 75శాతానికి పైగా అంగవైకల్యం కలిగి డిగ్రీ,పీజీ చదివే ఐదుగురు ధరఖాస్తుచేసుకోగా, 4జీ స్మార్ట్ ఫోన్ కోసం 51శాతానికి పైగా వైకల్యం ఉన్న బధిర దివ్యాంగులు, ఇంటర్మీడియట్, ఆపై చదువుతున్న వారు కేవలం నలుగురు మాత్రమే ధరఖాస్తులు చేసుకున్నారని, వివిధ ధరఖాస్తుల వారిగా వారి సర్టిఫికెట్లను గురువారం నాగర్‌కర్నూల్ నూతన కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ ఆమోదంతో నివేదికలు పంపిస్తామని ప్రభుత్వం నుంచి రాగానే అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేసామని ఆమె తెలిపారు. దివ్యాంగుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియలో జిల్లా రవాణా అధికారి ఎర్రిస్వామి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవినాయక్, డీఆర్డీఏ, డీడబ్ల్యూడీఏ అధికారులు స్వర్ణలత, శంకర్, దివ్యాంగుల విజిలెన్స్ కమిటీ సభ్యులు కందనూలు నిరంజన్, రాజశేఖర్, బాలీశ్వర్, గౌతమ్, దివ్యాంగులు కృష్ణయ్య, ప్రసాద్, వెంకటయ్య, బీంసాగర్, బాలపీర్ తదితరులు ఉన్నారు.

సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేపడుతున్న దృశ్యం

దివ్యాంగులకు అండగా తెలంగాణ ప్రభుత్వం..

దివ్యాంగుల పెన్షన్ రూ. 3016 నుండి రూ. 4016 పెంపు ఉత్తర్వులు

లబ్దిదారులకు పెన్షన్ అందజేసిన జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి

గండీడ్,ఆగస్టు 24 ప్రభాతవార్త : తెలంగాణ రాకపూర్వం రాష్ట్రంలో దివ్యాంగుల పరిస్థితి అధ్వానంగా ఉండేదని, కానీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు కల్పించినన్ని వసతులు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేవని జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 3016 నుండి రూ. 4016కు పెంచిన పెన్షన్ ఉత్తర్వులను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ దివ్యాంగులు దేవుళ్లతో సమాజమని ఎవరు అడగకుండానే దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 4016కు పెంచిన మంచి మనసున్న ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడు దివ్యాంగులకు అండగా ఉంటుందని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి అన్నంపెట్టే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని, రైతులకు ఉచిత కరెంటు దళితబంధు ఇవ్వడం జరిగింని, బిసి బంధు,గిరిజన బంధు ఇస్తామని తెలిపారు. వీరందరికి మూడు పూటలా అన్నంతినే స్థాయిని ప్రభుత్వం కల్పించిందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ జంగాల వెంకటయ్య, గ్రామ సెక్రెటరీ రాంచందర్, గ్రామ పెద్దలు, లబ్దిదారులు పాల్గొన్నారు .

దివ్యాంగులకు ప్రభుత్వం పెంచిన పెన్షన్‌ను అందజేస్తున్న దృశ్యం

శక్తివంతంగా బీఆర్ఎస్ ప్రభుత్వం:ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త:నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత శక్తి వంతంగా మారుతోందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ మండలం గన్యగుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణు, శివ, నరేష్, నాగయ్య,పరుశరాములు,రాములు, నాగరాజు, వెంకటయ్య, భాను,పరమేష్‌లతో పాటు పలువురు సభ్యులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఊనికి లేకుండా పోయిందని, నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం కనిపించడం లేదని, దీంతో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. నాగర్‌కర్నూల్‌లో ఈ సారి ఎన్నికల్లో మూడోసారి గులాభి జెండా ఎగురడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఊనికి రోజు రోజుకు పడిపోతుందన్నారు. ప్రభుత్వ పనితీరు చూసి పార్టీలో వలసలు పెరిగాయన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ విజయధంకా మోగిస్తుందన్నారు. గతంలో కన్న ఈ సారి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతంగా ఉందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన దాదాపు 50వేల మెజార్టీతో నాగర్‌కర్నూల్‌లో గులాభి జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని కుట్రలు, విమర్శలు చేసిన ప్రజలు సీఎం కేసీఆర్ వైపు ఉన్నారన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

ఉండవల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

ఉండవెల్లి,ఆగస్టు 24 ప్రభాతవార్త :వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ కె.సృజన ఉండవల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ రికార్డులను, స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. అందులో భాగంగా ముందుగా గౌరవ వందనం స్వీకరించి సిబ్బంది ప్రాపర్ యూనిఫామ్ మెయింటెనెన్స్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ఆయా కేసులలో పట్టుబడిన వాహనాలు, ఇతర ప్రాపర్టీని పరిశీలించారు. ఆయా వాహనాల వివరాలను, కేసుల స్థితిగతులను ఎస్సై బాలరాజు ఎస్పీకి వివరించారు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్‌టీమ్, ఎస్‌హెచ్‌ఓ, మెన్ రెస్ట్‌రూమ్, లాక్ అప్ రూమ్‌ను తదితర ప్రదేశాలలో 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. స్టేషన్‌లో రోజు వారిగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్‌డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విజిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్సు తదితర రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన గ్రేవ్,నాన్‌గ్రేవ్ సిడి ఫైల్స్‌ను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని, ఆయా కేసులలో పట్టుబడిన ప్రాపర్టీని కోర్టు అనుమతితో డిస్పోజల్ చేయాలని ఎస్సై బాలరాజుకు సూచించారు. ఈసందర్భంగా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో 5ఎస్‌ను ఎవరి పరిధిలో వారు నిత్య అమలయ్యేటట్లు చూసుకోవాలని స్టాఫ్‌కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళ అధికారులకు రెస్ట్‌రూమ్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎంతమంది సిబ్బంది ఉన్నారు. వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. రాష్ట్ర సరిహద్దుగా ఉన్న పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయో పరిశీలించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. సిబ్బంది తరచు గ్రామాలు సందర్శించి నేరాలు జరగకుండా ముందస్తు సమాచారం సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో అలంపూర్ సిఐ డి.రాజు, ఎస్సై బాలరాజు, సిసి లోహిత్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం మధుసూధన్‌రెడ్డి దరఖాస్తు

దేవరకద్ర,ఆగస్టు 24 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వంకోసం దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన డిసిసి అధ్యక్షుడు జి. మధుసూధన్‌రెడ్డి (జియంఆర్) గురువారం దరఖాస్తు చేసుకొన్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మధుసూధన్‌రెడ్డి హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌కు వెళ్ళి కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వంకోసం దరఖాస్తు చేసుకొన్నారు.అక్కడ మీడియాతో కూడ మధుసూధన్‌రెడ్డి మాట్లాడారు.

డైట్‌లో విజయోస్తూ..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవార్త : ప్రపంచంలో మొట్టమొదటిసారిగా చంద్రయాన్-3 చంద్రునిపై అడుగిడి విజయం సాధించడం చాలా గొప్ప సందర్భమని డైట్ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ మహ్మద్ మేరాజుల్లాఖాన్ అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. భరత ఖండానికి ఇస్రో శాస్త్రవేత్తలు గొప్ప బహుమతి అందించారని చెప్పారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ఈ సందర్భంగా హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ షేక్ లియాకత్ అలీ, సూపరింటెండెంట్ రామకృష్ణ పాల్గొన్నారు.

టాటా ఏస్, బొలెరో ఓనర్స్ అసోసియేషన్ భవనానికి భూమిపూజ..

పాల్గొన్న జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవార్త : జడ్చర్ల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో టాటా ఏస్, బొలెరో ఓనర్స్ అసోసియేషన్ నూతన భవనానికి జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ మేరకు గురువారం ఏఎంసీ వైస్ చైర్మన్ మహ్మద్ డానిష్,నాయకులతో కలిసి నూతన భవనానికి భూమిపూజ చేశారు.ఈసందర్భంగా చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నూతన భవన నిర్మాణాన్ని వీలైనంత తొరగా, నాణ్యతగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వెంకటేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు అభిమన్యుడి ఆర్థికసాయం..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవార్త : రాజాపూర్ మండలం సింగమ్మగూడ తండా గ్రామ పంచాయతీ హేమ్లానాయక్ తండాకు చెందిన విస్లావత్ దేవ్యా (35)అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న దొండ్లపల్లి ఎంపీటీసీ, బీఆర్ఎస్ యువనేత చొంచోడ్ అభిమన్యురెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం ప్రకటించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈమేరకు అభిమన్యు యువనసేన సుభ్యలు రూ.5వేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చాందినర్సింహ,బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రంజిత్‌నాయక్,హీర్యా నాయక్, రాజ్యానాయక్, గోపాల్‌నాయక్, నరేశ్‌నాయక్,సీతారాం నాయక్, రఘు నాయక్, రెడ్యా నాయక్,భీమ్లా నాయక్, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు..

ఉట్కూర్,ఆగస్టు 24 ప్రభాతవార్త : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతంగా చంద్రునిపై విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ కాలుమోపుటకు నిరంతరంగా శ్రమించిన శాస్త్రవేత్తలకు జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్. నర్సింహ అభినందన కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా కాకర వత్తులు కాల్చుతూ మిఠాయిలు పంచి సం బరాలు జరుపుకున్నారు. చంద్రయాన్ 3 ప్రయోగంతో ప్రపంచ దేశాలకు చంద్రునిపై చేసే ప్రయోగాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. భారతదేశం లక్ష్యం విశ్వకళ్యాణము చంద్రయాన్ 3 ద్వారా సాధ్యం అవుతుందని తెలిపారు.

బస్సు రాదాయే..

ప్రైవేట్ వాహనాలే దిక్కాయే!

◆ ప్రమాదాలకు గురవుతున్న విద్యార్థులు

ఆటో టాప్‌పై కూర్చుని ప్రయాణిస్తున్న విద్యార్థులు

మాగనూరు,ఆగస్టు 24 ప్రభాతవార్త: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మండలంలోని చుట్టు పక్కల గ్రామాల నుండి వస్తున్న విద్యార్థులకు ఎటువంటి బస్సు సౌకర్యంలేక పాఠశాలకు సమయా నికి చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన సమయానికి పాఠశాలలకు వెళ్లాలని ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు.దీంతో విద్యార్థులు ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుంది.ఆటో రిక్షాలలో ప్రయాణం ప్రమాదమని తెలిసినప్పటికి కూడా తప్పని పరిస్థితుల్లో ఆటో టాప్‌పై విద్యార్థులు కూర్చుని ప్రయాణిస్తున్నారు.ఈ విషయంలో కనీసం పోలీస్ అధికారులు చర్యలు తీసుకుని విద్యార్థులను ఈప్రమాదాల బారినుండి కాపాడాలని ఆటో నడిపి వారికి సలహాలు, సూచనలు లేదా చలానాలు విధించే విధంగా చర్యలు తీసుకుంటే మంచిదని గ్రామంలోని ప్రజలు విన్న వించారు. పాఠశాలలు ముగిసే సమయానికి రోడ్లపై ఇసుక టిప్పర్లు చాలా వేగంతో ప్రయాణిస్తున్నాయి. మరీ ముఖ్యంగా వర్కూరు, కొత్తపల్లి, కున్సి గ్రామాల నుండి వస్తున్న విద్యార్థులకు చాలా ప్రమాదం పొంచిఉన్నందునఈవిషయంపై ఉన్నతాధికారులు స్పందించి వివిధ గ్రామాలకు రోడ్డు సౌకర్యమున్న గ్రామాలకు బస్సులు నడపాలని విద్యార్థినీ, విద్యా ర్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

18 ఏళ్లు నిండిన వారందరిని ఓటరుగా నమోదు చేయాలి : తహసీల్దార్ వెంకటేశ్వర్లు

బిఎల్‌ఓల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

ఇటిక్యాల,ఆగస్టు 24 ప్రభాతవార్త: మండల పరిధిలోని గ్రామాలలో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను గుర్తించి వారికి కొత్తగా ఓటుహక్కు కల్పించేందుకు పోలింగ్‌బూత్ లెవల్ అధికారులు పని చేయాలని 2023 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు 1923 మంది ఇంకా మిగిలి ఉన్నారని వారందరికి కొత్తగా ఓటుహక్కు కోసం నమోదు చేయాలని ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రాఘవ బిఎల్‌ఓలను ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రాఘవ, డిప్యూటి తహసిల్దార్ నందిని ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకుల కొరకు గ్రామాలలో ఈనెల 26,27 తేదీలలో అలాగే వచ్చేనెల 2,3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతుందని ఈ తేదీలలో అర్హులైన వారు విద్యార్హత సర్టిఫికెట్, ఆధార్ కార్డు తీసుకుని ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొని నమోదు చేసుకోవచ్చని సూచించారు. అదేవిధంగా ఈ నెల 21వ తేదీన విడుదల చేసిన డ్రాఫ్టు ఓటరు జాబితాలో ఓటుహక్కు కలిగిన వారి ఫొటోలు, పేర్లు, వయస్సు తప్పులుగా నమోదు అయినట్లయితే వారి ఇళ్లకు వెళ్లి కావలసిన ధృవపత్రాలు ఫొటోలు సేకరిచి యాప్‌లో నమోదు చేయాలని అలాగే చనిపోయిన వారు ఉంటే వారికి సంబంధించిన మరణ ధృవపత్రం తీసుకుని ఓటును తొలగించాలని అంతేకాక ఓటరు జాబితాలో బతికున్న వారిని చనిపోయినట్లు తప్పులుగా నమోదు అయినట్లు గుర్తిస్తే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందని 2 రోజుల్లో గ్రామాలలో అన్ని పార్టీల నాయకులతో సమావేశమై ఓటరు జాబితా ప్రకారం పేర్లు చదివి వినిపించాలని ఆదేశించారు. పాతవారి ఓట్లు తొలగిపోయినట్లయితే బిఎల్‌ఓలు వారి ఇంటికి వెళ్లి వారికి సంబంధించిన ధృవపత్రాలు సేకరించి తిరిగి ఓటుహక్కు కల్పించాలని అలాగే గ్రామాలలో ఎంపి, ఎమ్మెల్యే, విఐపిలు, ప్రజాప్రతినిధుల ఓట్లు తొలగిపోకుండా చూసుకోవాలని మండలంలో 18 ఏళ్లు నిండినవారు జిల్లా కలెక్టర్ వివరాలకు మేరకు 4356 మంది ఉండగా ఇప్పటివరకు 2156మందిని ఓటరు జాబితాలో నమోదు చేశారని ఇంకా మిగిలి ఉన్న 1923 మందిని గుర్తించి వారి ధృవపత్రాలను సేకరించి వారికి ఓటుహక్కు కల్పించేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల సంఖ్య, గ్రామాల పేర్లు తప్పులుగా నమోదు అయినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కుటుంబంలోని వారందరికి ఒకే పోలింగ్ కేంద్రంలో ఓట్లుఉండేలా చూడాలని ఓటరు లిస్టు తప్పుల తడకగా ఉండరాదని పోలింగ్ బూతులో విద్యుత్, తాగునీరు, బాత్‌రూంలు, వికలాంగులకు, వృద్ధులకు ర్యాంప్ సౌకర్యం ఉండేలా బిఎల్‌ఓలు సూపర్‌వైజర్లు చూసుకోవాలని ఎప్పటికప్పుడు యాప్‌లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పెండింగ్ లేకుండా పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ఐలు సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్ శోభారాణి, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేద్దాం!

◆ కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే డాక్టర్ భరత్‌శెట్టి

సమావేశంలో మాట్లాడుతున్న కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే డాక్టర్ భరత్‌శెట్టి

వెల్దండ, ఆగస్టు 24 ప్రభాతవార్త: బీజేపీ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేద్దామని కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే డాక్టర్ భరత్‌శెట్టి అన్నారు. మండల కేంద్రంలోని ఎవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ప్రవాస్ ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కార్యవర్గ సమావేశానికి కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే డాక్టర్ భరత్‌శెట్టి, మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారిలు ముఖ్య అతిథులుగా హజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరత్‌శెట్టి మాట్లాడుతూ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త గ్రామాల్లోని ప్రతి గడపకు తిరిగి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మోడీ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ శేఖర్‌రెడ్డి, కో కన్వీనర్ గోరటి నర్సింహ్మ, మండల పార్టీ అధ్యక్షులు వై.విజయేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, అధికార ప్రతినిధి గుద్దటి రామస్వామి, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు కుర్మిద్దయాదగిరి, బాలస్వామి, జంగయ్యయాదవ్, రామస్వామి, అంజన్‌కుమార్‌తో పాటు తదితరులు ఉన్నారు.

పెద్దాపూర్ పాఠశాలను సందర్శించిన తహసీల్దార్

పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ శైలేంద్రకుమార్

ఉప్పునుంతల,ఆగస్టు 24 ప్రభాతవార్త: త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లలో భాగంగా గురువారం స్థానిక తహసిల్దార్ శైలేంద్రకుమార్ మండలలోని పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాలకు సరిపడా గదులు, వసతులపై ఆరా తీశారు. అదేవిధంగా మన ఊరు మనబడి కార్యక్రమం కింద పాఠశాల మరమ్మతు పనులను, పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతుల గురించి పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం కింద పాఠశాలలో సరిపడా వసతులు, పాఠశాల చుట్టు ప్రహరీ నిర్మాణం, విద్యార్థులు పాఠశాల గదుల్లో కింద కూర్చోకుండా బెంచిల ఏర్పాటు విషయంలో గ్రామ సర్పంచ్ కొత్త శ్రీలత రవిందర్‌రావు చేసిన కృషిని తహసిల్దార్ శైలేంద్రకుమార్ ప్రత్యేకంగా అభినందించారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద పనులు వేగవంతంగా పూర్తి చేయించుకోవడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. తహసిల్దార్‌తో పాటు రెవెన్యూ అధికారులు అబ్రహార్,సింగిల్‌విండో డైరెక్టర్‌కొత్తరవిందర్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఉన్నారు.

పెన్షన్ రాని ఇద్దరికి సొంతంగా పింఛన్లు అందజేసిన ఎంపీపీ

పింఛన్ అందజేస్తున్న బలీదుపల్లి కాంగ్రెస్ నాయకులు

అడ్డాకుల,ఆగస్టు 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని బలీదుపల్లి గ్రామంలో పింఛన్ రాని ఇద్దరి నిరుపేదలకు సొంత డబ్బులతో పింఛన్ ఇస్తు వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి అండగా నిలిచాడు. గురువారం బలీదుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ప్రతి నెల పింఛన్ అందించుటలో భాగంగా ఎండి సాదిక్, బుడగజంగాల బద్రీనాథ్ ప్రతి నెల రూ.2వేలకు గాను ఇద్దరికీ కలిపి రూ.4వేలు పింఛన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ వెంకట రామిరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మన్యంకొండ, రామ్‌రెడ్డి, బలరాం, సహదేవుడు, అంజి గౌడ్, కురుమూర్తి, రసూల్, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు,కురుమూర్తి,ఆంజనేయులు యాదవ్, పాల్గొన్నారు.

26న మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

వీపనగండ్ల ,ఆగస్టు 24, ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలో ఆగస్టు 26న శనివారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో కథాలప్ప తెలియజేశారు. ఈ సమావేశం అధ్యక్షులు మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు, అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని వారు పత్రిక ముఖంగా తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉపాధి హామీ, హరితహారం, విద్యుత్ శక్తి, మంచి నీరు, పశు సంవర్ధక , వైద్య ఆరోగ్యం, పౌర సరఫరాల , విద్యా, సమగ్ర శిశు సంరక్షక, ఇందిరా క్రాంతి పథకం, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, పంచాయతీ రాజ్ శాఖ, టీఎస్ఆర్‌టీసీ , మత్స్యశాఖ , ఉద్యానవన శాఖ, అటవీశాఖ, తదితర అంశాలపైన సమీక్ష సమావేశం జరుగుతుందని అందుకే సకాలంలో అధికారులు ప్రజాప్రతినిధులు హాజరు కావాలని వారు కోరారు.

ఆగస్టు 26, 27వ తేదీలలో జాతీయ దళిత సమ్మేళనం

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ

వీపనగండ్ల,ఆగస్టు24,ప్రభాతవార్త: కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రాధాకృష్ణ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... ఆగస్టు 26, 27వ తేదీలలో హైదరాబాద్‌లోని బేగంపేట సీఎం క్యాంపు ఆఫీస్ సమీపంలోని టూరిస్ట్ ప్లాజా కాన్ఫరెన్స్ హాల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో జాతీయ దళిత సమ్మేళనం సమావేశం నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ తెలిపారు. జాతీయ దళిత సమ్మేళన సమావేశానికి దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాల నుండి300 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు వారన్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం భారతదేశంలో దళితుల యొక్క ఆర్థిక, సామాజిక , సాంస్కృతిక,రాజకీయ రంగాలలో దళితుల స్థితిగతుల పైన చర్చిస్తారని, భవిష్యత్తులో దళితుల సమస్యల పరిష్కారం కొరకై హైదరాబాద్ దళిత డిక్లరేషన్ ప్రకటించనున్నట్లుగా తెలిపారు. ఈ సమావేశానికి దేశంలోని 80 దళిత కుల, సామాజిక సంఘాలు పాల్గొంటారని అదే విధంగా దళిత సామాజిక మేధావులు, దళిత ఉద్యమ నాయకులు ఈ సమ్మేళనంలో పాల్గొంటారని వారన్నారు. ఈ జాతీయ దళిత సమ్మేళన కార్యక్రమాన్ని దళిత కుల సంఘాలు సామాజిక ఉద్యమకారులు,మేధావులు,దళిత సంఘాలనాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మురళి, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు శరత్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి రాక

వీపనగండ్ల,ఆగస్టు24, ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, రైతు బందు సమితి సమన్వయ అధ్యక్షుడు మధు యాదవ్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన తరువాత మొదటిసారిగా కొల్లా పూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి బుధవారం వీపనగండ్ల మండల కేంద్రా నికి వస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, రైతు బందు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ తెలిపారు.వారు మాట్లాడుతూ... కొల్లాపూర్ అసెంబ్లీ టికెట్ కేటాయించిన తరువాత మొదటి సారి వస్తున్న సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు శనివారం కొల్లాపూర్ వరకు భారీ ర్యాలీగా మండల కేంద్రం నుండి బయలుదే రాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం శుక్రవారంఉదయం నాగవరంనుండి ప్రారంభమై పానుగల్, వీపనగండ్ల,చిన్నంబావి,కొల్లాపూర్,సింగోటం వరకుర్యాలీ నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు రైతులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారన్నారు.

చేవేళ్ల సభకు భారీగా తరలాలి

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎర్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు24, ప్రభాతవార్త: చేవేళ్లలో శనివారం నిర్వహించే దళిత గిరిజన మహాసభకు జడ్చర్ల నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు, దళిత ప్రతినిధులు తరలాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం జడ్చర్ల మండల కేంద్రంలోని తన నివాసంలో ఈమేరకు చేవేళ్ల సభపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల నియోజకవర్గ పర్యవేక్షకులు జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గం నుంచి బాలానగర్, రాజాపూర్, నవాబుపేట,మిడ్జిల్‌ఊర్కొండ మండలాలనుంచి భారీఎత్తున దళిత, బీసీ, మైనార్టీలు ప్రజలు తరలాలని ఆయన కోరారు. చేవేళ్ల సభకు ముఖ్య అతిథిగాఏఐసీసీ అధ్యక్షుడుమల్లికార్జునఖర్గే హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలోజడ్చర్లనియోజకవర్గనాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఇటిక్యాల,ఆగస్టు 24 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన మంగలి ఈశ్వర్ 36 గురువారం కొండేరు గ్రామం నుండి జాతీయ రహదారిపై ఇటిక్యాలకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా జింకలపల్లి గ్రామం ఎదురుగా ఉన్న ఎస్ఎన్ఎస్ కంపెనీకి పొట్టు లోడుతో వెళుతున్న లారీ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఈశ్వర్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇటిక్యాల పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

మాగనూరు,ఆగస్టు24 ప్రభాతవార్త: మండలంలోని మండల రైతు వేదికలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా పెళ్లి చేసుకున్నటువంటివారికి కళ్యాణలక్ష్మి పథకం తల్లిదండ్రులకు ఆసరా ఉంటుందని కెసిఆర్ తలపెట్టినటువంటి ఈ కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ వంటి పథకాలు సామాన్య ప్రజల పెళ్లిళ్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అందజేస్తున్న డబ్బులను తల్లిదండ్రులకు మేలు చేసే విదంగా ఉందని మండలంలోని 27 మంది లబ్దిదారులు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకంలో మంజూరైన చెక్కులు అందుకున్నారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, కదుమూరు ఎల్లారెడ్డి, ఈశ్వర్ యాదవ్, గ్రామ సర్పంచ్, తహసిల్దార్ అమీర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాగనూరు,ఆగస్టు24 ప్రభాతవార్త: మాగనూరు మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఓబులాపూర్ గ్రామ ప్రజలు వర్షాలు పడితే గుంతల సమయంలో ప్రతిరోజు ప్రమాదానికి గురి కావలసి వస్తుంది. ద్విచక్ర వాహనదారులు చాలాచోట్ల కిందపడి ఆసుపత్రికి తరలిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఇకనుండి ప్రజలు అలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణానికి పూజ చేయడం జరిగింది. తొందరలోనే ఈ పనులను చేపట్టి రోడ్డు వేయించడానికి దగ్గరుండి నిర్మాణ పనులు చూసుకుంటానని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారాయణ, వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీను, ఏఈ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ షోరూమ్ ప్రారంభం

కుట్టు మిషన్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి

వనపర్తి టౌన్,ఆగస్టు 24, ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి గుడి ఆర్చి ప్రకన్న నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి బాలాజీ కుట్టు మిషన్ షోరూమ్‌ను బుధవారం బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం షోరూమ్ యజమానులు బంగాలే రఘు, బంగాలే హరీష్ కుమార్ లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రమోద్ రెడ్డి వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాణిక్యం, 28వ వార్డు కౌన్సిలర్ గోపాల్ యాదవ్, వనపర్తి పట్టణ యువజన నాయకులు సూర్యవంశం గిరి, వనపర్తి మండల యువజన అధ్యక్షులు చిట్యాల రాము, వనపర్తి జిల్లా బీఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్‌హేమంత్ ముదిరాజ్, మోహన్,మందారాము క్రాంతి కుమార్, అనుపటి రాము, నాగరాజు, రాకేష్ పాల్గొన్నారు.

మీసేవ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

మక్తల్,ఆగస్టు 24 ప్రభాతవార్త: మండల కేంద్రంలో అన్ని మీసేవ కేంద్రాల నిర్వాహకులు తహసిల్దార్‌కు మీ సేవా సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. మీసే నిర్వాహకులు మాట్లాడుతూ మీసేవ ద్వారా 2017 డిసెంబర్ నాటికి 10 కోట్ల లావాదేవీలు జరగడంలో ఐటి రంగానికి కేంద్ర స్థాయిలో గుర్తింపు వచ్చిందికానీ 10 కోట్ల లావాదేవీలు చేసిన వారికి ప్రయోజనం లేకుండా పోయింది. మీసేవ కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలి, మీసేవ కమిషన్లు పెంచాలని, ప్రధానంగా గతంలో లాగా బ్యాంక్ నుండి రైతులకు రుణం పొందేందుకు పహానీలు, ఆర్ఓఆర్ సర్వీసెస్‌లు పునరుద్ధరించాలన్నారు. అలాగే ధరణి సర్వీసులను కేవలం మీసేవలలో మాత్రమే వర్తింపజేయాలని, ప్రభుత్వం మీసేవ సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు బాలకిష్టయ్య గుప్త, అనిల్‌కుమార్, శివానందరెడ్డి, ఫిరోజ్, మల్లేష్, నరేష్, శ్రీధర్‌గౌడ్, విజయ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బిసిలను ఓట్లేసే యంత్రాలుగానే పరిగణ

◆ బిసిసేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణయాదవ్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు బిసిలను ఓట్లేసే యంత్రాలుగా వారి పార్టీల జెండాలను మోసే కూలీలుగానే చూస్తున్నారని బిసిసేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణయాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జడ్చర్ల పట్టణం మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బిసిసేన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.60 శాతం ఉన్న బిసిలకు రాజకీయ రంగంలో 10శాతం దాటి అవకాశాలు కల్పించడం లేదని, వచ్చే ఎన్నికలలో 22 స్థానాలు కేటాయించి రాజకీయ రంగంలో బిఆర్ఎస్ పార్టీ బిసిలను మరోసారి మోసం చేసిందన్నారు. బిసిలు ఆ పార్టీకి ఓట్ల టతోనే సమాధానం చెబుతారని, అభ్యర్థుల జాబితా ప్రకటించని ఇతర రాజకీయ పార్టీలైన బిసిలకు 65 శాతం అసెంబ్లీ స్థానాలు కేటాయించాలన్నారు.ఆయా పార్టీల నామినేటెడ్ పోస్టులలో కూడా బిసిసెల్ కాకుండా నామినేటెడ్ పోస్టులలో 60 శాతం అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సామాజికన్యాయస్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకునే రాజకీయ పార్టీలకు చరమగీతం పాడడానికి బిసి శ్రేణులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో బిసిసేన మండల అధ్యక్షుడు బొల్లెమోనినిరంజన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపేట శేఖర్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయకుమార్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మంత్రి నిరంజన్‌రెడ్డికి ఘన సన్మానం

మంత్రి నిరంజన్‌రెడ్డిని సన్మానిస్తున్న వజ్రాల రమేష్

వనపర్తి టౌన్,ఆగస్టు24, ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని పీంట్లగుట్ట దగ్గర గురువారం డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద మిషన్ భగీరథ నల్లాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం యువజన నాయకులు వజ్రాల రమేష్ మంత్రి నిరంజన్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ వాకిటిశ్రీధర్,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

వెల్దండ, ఆగస్టు 24 ప్రభాతవార్త: మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో నిర్మిస్తున్న దేవాలయ నిర్మాణానికి రమేష్ రూ.10వేలను గ్రామ సర్పంచ్ అంజినాయక్‌తో పాటు దేవాలయ కమిటీ సభ్యులకు అందించారు.కార్యక్రమంలోనరేందర్, శ్రీనునాయక్, తారాసింగ్, మజ్జిలాల్, శంకర్, లచ్చిరాం, చిన్న, నర్సింహ్మతో పాటు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన మాజీ ఎంపీపీ

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

వెల్దండ, ఆగస్టు24 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మరోసారి బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించడంతో మాజీ ఎంపీపీ జయప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జయప్రకాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినదని, రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యేను

ఇస్రో శాస్త్రవేత్త కృష్ణ తల్లిదండ్రులకు సన్మానం



ఇస్రో శాస్త్రవేత్త కృష్ణ తల్లిదండ్రులను సన్మానించిన ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డా. ఎస్ఎ సంతప్‌కుమార్

ఉండవెల్లి,ఆగస్టు 24 ప్రభాతవార్త: ఉండవెల్లి మండల కేంద్రానికి చెందిన లక్ష్మిదేవి మద్దిలేటి దంపతుల కుమారుడు కుమ్మరి కృష్ణ భారతదేశ కీర్తిని ప్రతిబింబించే చంద్రయాన్ 3 ప్రయోగంలో ఎల్‌హెచ్‌బిసిఐఎల్, ఎస్ఎకు డాటా ప్రాసెసింగ్ అనాలసిస్ సాఫ్ట్‌వేర్ రాసి చంద్రుడు వచ్చే కంపనాలను గుర్తించే మేధస్సును చంద్రయాన్3లో పొందుపరచడానికి ఆరునెలల పాటు శ్రమించి పొందుపరిచాడు. చంద్రయాన్ 3 ప్రయోగం విజయంలో ఉండవెల్లి యువకుడు పాల్గొనడం తెలంగాణ మొత్తానికి అందులో ముఖ్యంగా గద్వాల జిల్లా ప్రాంతానికి గర్వకారణమని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డా.ఎస్ఎ సంపత్‌కుమార్ శాస్త్రవేత్త కృష్ణకు బుధవారం రాత్రి ఫోన్‌చేసి అభి నందనలు తెలిపారు.దేశంకోసం తన కుమారుడిని శాస్త్రవేత్తగా తయారు చేసి దేశానికి అందించిన కృష్ణ తల్లిదండ్రులు మద్దిలేటి లక్ష్మిదేవి దంపతులకు గురువారం వారి స్వగృహంలో శాలువాతో సత్కరించి చిరుసన్మానం చేశారు.మండల నాయకుల సమక్షంలో అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో యువత అందరు కృష్ణను ఆదర్శంగా తీసుకునిమంచి మార్గంలో ప్రయాణిం చాలని దేశంకోసంపుట్టినగడ్డకోసం తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకు రావడం కోసంకృషి చేయాలని యువతకు సందేశం ఇచ్చారు. కార్య క్రమంలో ఏఐసిసి కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే డా.ఎస్ఎ సంపత్‌కుమార్, ఉండవెల్లి మండల అధ్యక్షులు గోపాల్,అలంపూర్ మండల అధ్యక్షులు రాము, వడ్డేపల్లి మండలఅధ్యక్షులురామకృష్ణరెడ్డి,ఎస్సీ సెల్‌స్టేట్ కన్వీనర్‌దేవేంద్ర పాల్గొన్నారు.

గృహలక్ష్మి అర్హులకి అందించాలి

ఉండవెల్లి,ఆగస్టు 24 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాల యంలో బిఎస్పీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఉండవల్లి మండల అధ్యక్షులు మల్లెపోగు ప్రభుదాస్ మాట్లాడుతూ, గతంలో డబుల్ బెడ్‌రూం అని ఖాళీ స్థలము ఉన్న వారికి ఐదులక్షలు అని ఇప్పుడు గృహలక్ష్మి ద్వారా మూడు లక్షలు అనడం ఇది ప్రజలు హీనంగా చూడడం అని తెలియజేశారు. అదేవిధంగా మంత్రి,ఎమ్మెల్యే చొరవ తీసుకోవడం ద్వారా కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పరిమితం చేస్తున్నారని వాపోయారు. ఆ విధంగా కాకుం డా కేవలం కలెక్టర్ చొరవతో రేకులు వేసుకున్న వారికి మట్టిమిద్దె ఉన్న వారికి, ఇల్లు ఇడుపు లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన వారికి అందించాల ని తెలిపారు. లేదంటే అనర్హులకు పార్టీ కార్యకర్తలకు మా వాళ్లకి అని దోపిడి అక్రమాల చేస్తే సమాజ్ పార్టీ ఏమాత్రం సహించదని దీనిపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ మహిళా శోభారాణిగౌడ్,మండల సెక్రెటరీ శివశంకర్‌గౌడ్, తక్కశిల బూతు అధ్యక్షులు రాజు,తక్కశిల సీనియర్ నాయకులు అయ్యన్న పాల్గొన్నారు.

42వేల ఖాళీలకు 5వేల పోస్టులా..?

- ఎలక్షన్ల కోసమే నోటిఫికేషన్ హంగామా

- టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా 42 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే తెలంగాణ ప్రభుత్వం 5వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటనలు జారీ చేయడం ఎంత వరకు సమంజసమని టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధ న్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.స్కూల్ అస్సిస్టెంట్ 12వేలు, ఎల్ఎఫ్ఎల్ 10500, పీఈటీలు భాషా పండితులు 8వేల పైచిలుకు, ఎస్‌జీటీలు 13వేలు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అవి కాగా తరగతి గదికిఒక ఉపాధ్యాయుడు లెక్కన చేసుకుకుంటే ఇంకా ఎక్కువే ఖాళీ లు ఉంటాయని చెప్పారు. జీహెచ్ఎం, ఎంఈవోలు భర్తీ చేస్తే,. ప్రమోషన్లు కల్పిస్తే 50వేల పైచిలుకు ఖాళీలు ఏర్పడుతాయని సర్కార్ దగ్గర ఈ లెక్కలు ఉన్నా కూడా ఇంత తక్కువ మొత్తంలో నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు చేయడం సరైన విధానం కాదన్నారు. రాష్ట్రంలో 4లక్షల మంది టెట్ పాస్ అయి ఉన్నారని, వచ్చే నెలలో నిర్వహించే టెట్ పరీక్షకు సుమారు 2లక్షల మందిఅభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మరో సారి పునరాలోచించుకొని భారీ మొత్తంలో ఖాళీలను భర్తీ చేయాలని ఏండ్ల గా వేచి చేస్తున్న యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పేదలకు సర్కారు అండ..!

- మైనార్టీల ఆడబిడ్డల పెళ్ళిళ్ల కోసం షాదీ ముబారక్ కింద రూ.లక్ష 116లు

- సాగునీటి రాకతో గ్రామాల్లో అందరికీ ఉపాధి : మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

మిషన్ భగీరథ నీటిని విడుదల చేస్తున్న మంత్రి

వనపర్తిటౌన్,ఆగస్టు24,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికీ కేసీఆర్ సర్కారు అండగా ఉంటుం దని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం వీర శైవలింగాయత్ భవనానికి 10 గుం టల స్థలం కేటాయిస్తు సంఘం నాయకులకు ప్రొసీడింగ్ కాపీని అందజే శారు. అనంతరం మైనార్టీ బంధు కింద 54 మందికి రూ.లక్ష చొప్పున చెక్కులను అందజేశారు.మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభు త్వం మైనార్టీ ఆడపబిడ్డల పెళ్లిళ్ల కోసం షాదీ ముబారక్ కింద రూ.లక్ష 116 అందజేస్తుందని, ఆసరా పింఛన్లతో అభాగ్యులకు కేసీఆర్ సర్కారు అండ గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సాగునీటి రాకతో గ్రామాలలో అందరికీ ఉపాధి దొరుకుతుందని, ఇంటింటికి మిషన్ భగీరథ పథకం ద్వారా సురక్షిత తాగునీరు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేసీఆర్ పథ కాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని,60 ఏళ్లలో పేదల బతుకులు మారలే దని, పేదలు పేదలుగానే ఉన్నారని ఆయన అన్నారు. పేదలకు అండగా ఉండాలనే బీసీ బంధు, మైనార్టీ బంధు సీఎం కేసీఆర్ తీసుకువచ్చినట్లు తెలి పారు. వారి కాళ్ల మీద వాళ్లు నిలబడిన వారికి అండగా నిలవాలని సీఎం కేసీఆర్ రూ.లక్ష సాయం అందిస్తున్నట్లు తెలిపారు. తొలి విడతలో రూ.లక్ష చొప్పున 54 మందికి చెక్కులను పంపిణీ చేశా మని, మలి విడతలో 120 మందికి సాయం అందిస్తామని అన్నారు.దశ లవారీగా అందరికీ సాయం అందిస్తామని,ఎవరు అధైర్యపడవద్దు అనితెలిపారు.నాయకులు కార్యకర్తలు, అధికారులు, అభిమానులు పూలదం డలు,శాలువాలు,బొకేలు తేవద్దని, అంతగా తేవాలని ఉంటే వచ్చిన ప్పుడు నోటు బుక్కులు తెస్తే పేద విద్యా ర్థులకు అందిస్తామని ఆయన అన్నారు.అనంతరం వనపర్తి లోని వీరశైవ లింగాయత్ భవన నిర్మాణానికి 10 గుం టల స్థలం కేటాయింపు ప్రొసీడింగ్ కాపీని సంఘం నాయకులకు అందజేశారు. అనంతరం 1వ వార్డు రాయి గడ్డ, 9వ వార్డువిద్యానగర్‌లలో రూ.2.26 కోట్లతోనిర్మించే సీసీ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేసి పీర్ల గుట్ట డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మంత్రి నిరంజన్‌రెడ్డి మిషన్ భగీరథ నీళ్లను విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవోపద్మావతి, మార్కెట్ చైర్మన్‌పలుస రమేష్‌గౌడ్, మున్సిపాలిటీ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,కౌన్సిలర్లు కంచె రవి, లక్ష్మి నారాయణ,వీర శైలలింగాయత్ అధ్యక్షులు భాగ్యరాజ్, నేతలు పాల్గొన్నారు.

గద్వాల ఎమ్మెల్యేగా డికె అరుణను నియమించాలని హైకోర్టు తీర్పు

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 24 ప్రభాతవార్త: గద్వాల ఎమ్మెల్యేగా బిజెపి జాతీ ఉపాధ్యక్షురాలు డికె అరుణను నియమించాలని హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో గద్వాలలో డికె అరుణకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభి మానులు ఘనస్వాగతం పలికారు.జిల్లా పార్టీ కార్యాలయం బంగ్లా వద్ద పెద్ద ఎత్తున టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు.

ఆర్యవైశ్యులు సమాజ సేవకులు..

- ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనలో ముఖ్య భూమిక పోషిస్తా
- ఆర్యవైశ్య కార్పొరేషన్ ముఖ్యమంత్రి దృష్టిలో ఉంది
- జిల్లా ఆర్యవైశ్య మహాసభ భవనానికి రూ.కోటి మంజూరు
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 24 ప్రభాతవార్త: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటులోకీలక భూమిక పోషిస్తానని, కార్పొరేషన్ ఏర్పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిలో ఉందనినాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సూచిం చారు. రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గురువారం సాయంత్రం పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాగర్‌కర్నూల్ ఆర్యవైశ్యుల ఆత్మీ య సమ్మేళనం నిర్వహించారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, జిల్లా సంఘం అధ్యక్షులు బచ్చు రామ కృష్ణల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ న్యాయమైన కోరిక అని అన్నారు. పేద ఆర్యవైశ్యులను ఆదుకోవడానికి కార్పొరేషన్ సహకారాన్ని అందిస్తుంద న్నారు.ప్రభుత్వ పథకాల్లో ఆర్యవైశ్యులకు భాగస్వామ్యం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో సంఘం భవన నిర్మాణం కొరకు కోటి రూ॥లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, చిగుళ్లపల్లి శ్రీధర్, మిర్యాల రాజయ్య, చంద్రకుమార్, శ్రీరాములు, గంధం ప్రసాద్, సత్యం, మేడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, బొడ్డు రమణ, స్వామి, గంధం వెంకటేష్, భలాన్‌పల్లి అశోక్, పూరి వెంకటేష్ ఉన్నారు.

నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టాలి

- రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి
- దర్యాప్తులో ఉన్న కేసులలో సమగ్ర విచారణ చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలి
- మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకు దర్పన్ యాప్‌ను ఉపయోగించుకోవాలి
- జాతీయ రహదారికి గ్రామాల నుండి ఉండే అప్రోచ్ రోడ్లకు కనెక్టివిటీ దగ్గర స్పీడ్ బ్రేకర్లను వేయించాలి
- నేర సమీక్ష సమావేశంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి

వనపర్తి టౌన్,ఆగస్టు 24, ప్రభాతవార్త: నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి పకడ్బందీగా ఇంటరాగేషన్ రిపోర్టు తయారు చేసి కోర్టులో ఛార్జీ వేయడం ద్వారా నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెంచేం దుకు పోలీసు అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ బుధవారం పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకని పెండిం గ్‌లో ఉన్న కేసులను సత్వరమో పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ..సమగ్ర విచారణ ద్వారా నిందితులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూరేలా అధికా రులు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయా ధికారులతో సమన్వయం పాటిస్తు త్వరితగతిన న్యాయస్థానం ద్వారా తీర్పు వెలువడేలా చేసి శిక్షల రేటును పెంచా లని కోరారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకు దర్పన్ యాప్‌ను వినియోగించుకోవాలని, అలాగే ఇతర జిల్లాలో గుర్తించని డెడ్ బాడీ కేసుల వివరాలు సమీక్షించుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా వర్టికల్ పనితీరును ఆమె పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అందులో భాగంగా జిల్లాలోని జాతీయ రహదారికి గ్రామాల నుండి ఉండే అప్రోచ్ రోడ్లకు కనెక్టివిటీ దగ్గర స్పీడ్ బ్రేకర్లను వేయించాలని,జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి స్టాపర్స్ ఏర్పాటుతో పాటు తప్పనిసరిగా సీసీ కెమె రాలను ఏర్పాటు చేయించాలని అధికారులను ఆదేశించారు. చోరీ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి చేధించాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పట్టణాలలో, గ్రామాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో పని చేయని వాటిని గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో సీసీ కెమెరాలను మరింత పెంచేందుకు వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించి సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకునేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాలకు సంబంధించి అమౌంట్ బ్లాక్ అయిన ఫిర్యాదులను తప్పనిసరిగా సైబర్ క్రైమ్ కేసు నమోదు చేయా లన్నారు. గ్రామాలు , పాఠశాలలు, కళాశాలల్లో సైబర్ కమ్యూనిటీ పోలీస్ అవేర్‌నెస్ ప్రోగ్రాంలు నిర్వహించాలని సూచించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన మొబైల్స్‌ను గుర్తించి త్వరగా రికవరీ చేసి బాధితులకు అందిం చేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి శనివారం కోర్టు డ్యూటీ అధికారులతో మీటింగ్ నిర్వహించి కోర్టు కేసులను సమీక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్ , డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, సీఐలు మహేశ్వర్ , శ్రీనివాస్‌రెడ్డి, రత్నం, ఎస్సీ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, డీసీఆర్‌బీ ఎస్ఐ, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, ఐటీ, డీసీఆర్‌బి సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో మెలిగేందుకే పింఛన్లు

- దివ్యాంగులు ఎవరికి భారం కాకూడదు
- ఆత్మగౌరవంతో మెలగాలనే పింఛన్ పెంపు
- దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళన సభలో ఎమ్మెల్యే ఆల, కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్

దివ్యాంగుల మధ్య ఎమ్మెల్యే, కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

దివ్యాంగులకు పెంచిన ప్రొసీడింగ్స్ కాపీలను అందజేస్తున్న దృశ్యం

భూత్పూర్,ఆగస్టు 24 ప్రభాతవార్త: సమాజంలో దివ్యాంగులు ఎవరికి భారం కాకూడదని, వారు కూడా ఆత్మస్థైర్యం, ఆత్మ గౌరవంతో బత కాలనే సీఎం కెసిఆర్ దివ్యాంగుల పింఛన్‌ను రూ.3016 నుండి రూ. 4016కు పెంచారని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధా కర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రవికుమార్ లు స్పష్టం చేశారు. గురువారం భూత్పూర్ పట్టణంలోని కెఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీ య సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి నియోజకవర్గంలోని దాదా పుగా 3533 మంది దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్లు రూ.35 లక్షల 33 వేలు ఒక్కొక్కరికి రూ. 1000ల ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు.నియోజకవర్గంలో పెంచిన రూ.వెయ్యిని కలిపి రూ. కోటి 41 లక్షల96 వేల 560లు ప్రతినెల నియో జక వర్గంలోని 3533 మంది దివ్యాంగులకు అందిస్తామని చెప్పారు. సీఎం కెసిఆర్ లాంటి సీఎం దేశం లో ఎక్కడా లేదని అన్నారు. 65ఏళ్లు గా సంక్షేమ పథకాలకు నోచుకోని తెలంగాణ ప్రజలు గడిచిన తొమ్మిది న్నరేళ్లలో సీఎం కెసిఆర్ పుణ్యమా అంటూ అనుభవిస్తున్నారన్నారు. కల బొల్లి మాటలు చెప్పేవారిని నమ్మి మోసపోకుండా, పనిచేసే, మేలుచేసే నాయకుల్ని ఎన్నుకోవాలని కోరారు.

మేలు చేసే పార్టీలనే నమ్మి బలపర్చండి: జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

ఎన్నికలముందు శుష్క వాగ్దానాలు చేస్తూ మభ్యపెట్టే పార్టీలను నమ్మకుం డా నిజమైన సేవచేసే నాయకులు, మేలు చేసే పార్టీలను బలపర్చాలని జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కెసిఆరే ముఖ్యమంత్రి కావాలని కోరుకోవాలని, దేవరకద్ర నియోజకవర్గంలో పిలిస్తే పలికే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతు తెలపాలని స్వర్ణమ్మ సూచించారు.

దివ్యాంగులు ఆత్మగౌరవంతో బతకాలన్నదే సీఎం ధ్యేయం : జిల్లా కలెక్టర్

దివ్యాంగులు ఎవరికి తక్కువ కాకుండా మనోధైర్యం ఆత్మ బలంతో బతకా లన్నదే సీఎం కెసిఆర్ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రవినాయక్ పేర్కొన్నారు. దివ్యాంగులు కుటుంబంలో ఎవరికి భారం కాకుండా ప్రభుత్వం కల్పించిన రూ. 4016ల పింఛన్‌తో మనో నిబ్బరతతో బతకొచ్చనే అభిప్రాయాన్ని కలెక్టర్ వెలిబుచ్చారు.

పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మకండి, పనిచేసే నాయకుల్ని బలపర్చండి: మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్

ఎన్నడూ పలకరించని నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పేందుకు మీ ముం దుకు వస్తారని, ఇలాంటి మోసం చేసే నాయకుల్ని నమ్మకూడదని మున్సి పల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్ సూచించారు. ఎల్లవేళలా మిమ్మల్ని వెన్నంటి ఉండే నాయకులకే వచ్చే ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దివ్యాం గుల సంస్థ డైరెక్టర్ సాయిలు, డిఆర్‌డిఎ ఎపిడి జయశ్రీ, మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్,సింగిల్ విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, ముడా డైరెక్టర్లు సత్తూరు చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలుతో పాటు పార్టీ నాయకులు సత్తూరు నారాయణగౌడ్,టి.మురళీధర్‌గౌడ్ మూస బాలస్వామి, నాగార్జు నరెడ్డి, రామకృష్ణ, అజీజ్, జాకిర్, బోరింగ్ నర్సింహులు, మేకల సత్యనా రాయణ, సత్తూరు అశోకగౌడ్, రాము రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

-ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి

రోగులతో మాట్లాడుతున్న జిల్లా ఐద్వా సంఘం సభ్యులు

వనపర్తి వైద్య విభాగం ,ఆగస్టు 24, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్ ను సందర్శించి, రోగుల తో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ...ఆసుపత్రికి వచ్చిన రోగులను డాక్టర్లు సరిగా పట్టించుకోవడం లేదని, వారికి సరిపోయిన మందులు కూడా ఇవ్వడం లేదని ఆమె అన్నారు. రాత్రి సమయాలలో డాక్టర్ అందుబాటులో లేకపోవడం, రోగులకు మందులు ఆసు పత్రిలో ఇవ్వకుండా బయటికి రాయడం జరుగుతుందని తెలిపారు. రోగుల వెంట వచ్చిన వారి బంధువులకు మంచినీటి సదుపాయం కూడా సరిగా లేక పోవడం బాధకరమని ఆమె అన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి వైద్యం అందించాల్సిన బాధ్యత డాక్టర్లు, సిబ్బందిపైనే ఉందనిఆమె తెలిపారు. వెంటనే ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, లేని యెడల మహిళా రోగులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సహాయ కార్యదర్శి సాయిలీల, రేణుక, అలివేలు, పార్వతి పాల్గొన్నారు.

మల్లాపురంలో రేషన్ బియ్యం పట్టివేత

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న పోలీస్ సిబ్బంది

కెటిదొడ్డి,ఆగస్టు24 ప్రభాతవార్త: మండల పరిధిలో గురువారం తెల్లవారుజామున పెట్రోలింగ్ డ్యూటీ నిమిత్తం మల్లాపురం గ్రామంవైపు నుండి తిరిగి పోలీస్ స్టేషన్‌కు వస్తుండగా మార్గ మధ్యలో మల్లాపూర్ తండా గ్రామ శివారులో గద్వాల కిష్టప్ప వ్యవసా పొలం సమీపాన మల్లాపురం వైపుకు ఒక బొలెరో వాహనంపై అనుమానం వచ్చి వాహనం దగ్గరకు వెళ్లగా డ్రైవర్ వాహనం వదిలి పారిపోయాడు. తర్వాత వాహనం తనిఖీ చేయగా అందులో 40 ప్యాకెట్ల రేషన్ బియ్యం ఉన్నాయి. వాహనానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ నంబర్ లేదు. ఎలాంటి అనుమతి లేనందున డ్రైవర్ వాహనాన్ని వదిలి పారిపోయాడు. రేషన్ బియ్యం ఉన్న వాహనాన్ని కెటిదొడ్డి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు24, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు, రైతులపై ఆ పార్టీ అవలంబిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసా గుతున్నాయి. రాజాపూర్ మండలం రంగారెడ్డి గూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈమేరకు ఎమ్మెల్యే కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. గత తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధి, అన్ని వర్గాలకు బీఆర్ఎస్ హయాంలో న్యాయం జరిగిందని నమ్మి వివిధ పార్టీల నాయకులు కారెక్కుతున్నారని ఎమ్మె ల్యే పేర్కొన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రభు త్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో గతంలో కూడా 9గంటల కరెంట్ చెప్పి కేవలం మూడు గంటల కరెంట్ మాత్రమే అందించా రని గుర్తుచేశారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి కేవలం ఎన్నికల్లప్పుడు వచ్చి హడావుడి చేసి సాధ్యకాని హామీలు ఇచ్చే పార్టీలను నమ్మొద్దని కోరారు.కార్యక్రమంలో కుమార్‌రెడ్డి,వెంకట్‌నాయక్, బైరమోని కృష్ణయ్య, శ్రీను,రవికుమార్,రవిశేఖర్,భగవంతు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి